ఆదర్శ పాఠశాలల పనుల్లో వేగం పెంచాలి

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమ్

కొణిజర్ల, జూన్ 6: అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల్లో వేగం పెంచాలని, త్వరితగతిన వాటిని పూర్తి చేయాలని ఖమ్మం కలెక్టర్ వీపీ గౌతమ్ అధికారులను ఆదేశించారు. కొణిజర్ల మండలంలో గురువారం పర్యటించిన ఆయన.. అమ్మపాలెం, బస్వాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో చేపట్టిన పనులను అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఆ పాఠశాలకు మంజూరైన నిధులు, చేపట్టిన పనులు, ఇంకా మిగిలి ఉన్న పనుల వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలల పునఃప్రారంభం నుంచి వచ్చే విద్యార్థులకు స్పష్టమైన మార్పులు కన్పించేలా తీర్చిదిద్దాలని సూచించారు. అలాగే, సర్కారు స్కూళ్లలో విద్యార్థుల శాతం పెరిగేలా బడిబాట కార్యక్రమాన్ని విస్తృతంగా చేపట్టాలని ఆదేశించారు.

యూనిఫాం కుట్టు కేంద్రాల పరిశీలన..

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మన్నికైన దుస్తులు అందించేలా యూనిఫాంను కుట్టాలని కలెక్టర్ వీపీ గౌతమ్ సూచించారు. కొణిజర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వయం సహాయక సంఘాల మహిళలు చేపట్టిన విద్యార్థుల యూనిఫాం కుట్టు కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. రోజుకు ఎన్ని జతల యూనిఫాం కుడుతున్నారని, పూర్తిస్థాయిలో ఎప్పుటిలోగా సిద్ధమవుతాయని తెలుసుకున్నారు. అధికారులు సోమశేఖరశర్మ, శ్యాంసన్, రోజారాణి, సుశీల పాల్గొన్నారు.

దోస్త్ రెండో ఫేస్ ప్రారంభం

మధిర, జూన్ 6: దోస్త్ రెండో ఫేస్ రిజిస్ట్రేషన్లు గురువారం నుంచి ఈ నెల 13 వరకు కొనసాగుతాయని మధిర ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.ఎల్.ఎన్.శాస్త్రీ తెలిపారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ సంవత్సరం నుంచి సైన్స్ క్లాసులు ప్రారంభమయ్యాయని, కళాశాలలో అన్ని గ్రూపులు విద్యార్థులకు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. అడ్మిషన్ల విషయంలో సందేహాల కోసం దోస్త్ కోఆర్డినేటర్ జీ.అరుణ 9441786508, 9951184349 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

మద్యం దుకాణంలో చోరీ

చింతకాని, జూన్ 6: మండల పరిధిలో నాగులవంచ గ్రామ సమీపంలోని మద్యం దుకాణంలో బుధవారం అర్ధరాత్రి చోరీ జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తు తెలియని వ్యక్తులు రాత్రి సమయంలో మద్యం దుకాణం తాళం పగులగొట్టి దుకాణంలోకి ప్రవేశించి సుమారు రూ.1,33,760 విలువ చేసే మద్యం సీసాలను ఎత్తుకెళ్లారు. మద్యం దుకాణంలో పనిచేస్తున్న క్యాషియర్ భిక్షం ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై నాగుల్‌మీరా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చెరువు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే


చెరువు పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లిటౌన్, జూన్ 6: మండలంలోని గంగారం, బేతుపల్లి చెరువు అభివృద్ధి పనులను సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి గురువారం అధికారులతో కలిసి పరిశీలించారు. గంగారం గ్రామ నాయకులు దాసరి చిట్టినాయన, వారి కుమారుడు దాసరి మధుమోహన్‌రెడ్డి గ్రామ అభివృద్ధి కాంక్షిస్తూ స్వచ్ఛంధంగా ముందుకు వచ్చి సొంత ఖర్చులతో చెరువు చుట్టూ మట్టితో కట్టలు వేశారన్నారు. గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న దాసరి మధుసూదన్‌ను అభినందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సత్యనారాయణకు పరామర్శ

వేంసూరు, జూన్ 6: మండలంలోని చౌడవరం గ్రామానికి చెందిన మానికల సత్యనారాయణ ఇటీవల రోడ్డు ప్రమాదంతో గాయపడ్డారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మట్టా రాగమయి, నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ గురువారం పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు.

SBI
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచ్
2వ అంతస్తు, TSRTC కమ్యూటర్ లమినిటీ సెంటర్ బస్ టర్మినల్ కాంప్లెక్స్, కోఠి, హైదరాబాద్-500095. ఫోన్: 040-24651352/1325.
ఇ-మెయిల్: sbi.05172@sbi.co.in

(ప్రతికూలాభిప్రాయం లేకుండా) (రూల్-8(1))
స్వాధీనతా ప్రకటన
(స్థిరాస్తుల కొరకు)

దిగువ సంతకందారు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అస్సెట్ రికవరీ బ్రాంచ్, హైదరాబాద్** యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (నం.3 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి రుణగ్రహీతలు **M/s. శుభమస్తు శాలీస్ అండ్ రెడీమేడ్స్** మరియు దాని యజమానులు & **హామీదారు శ్రీమతి చావ శిరీష భర్త శ్రీ నరేంద్ర బాబు,** ఇ.నం. 7-3-154/1, బ్యాంక్ కాలనీ, ఖమ్మం, తెలంగాణ వారికి రిజిస్టర్డ్ పోస్టు ద్వారా మీకు పంపిన **తేది: 30-12-2017 గల డిమాండ్ నోటీసును** జారీచేసి, సదరు లెటర్ స్వీకరణ తేది నుండి 30 రోజుల్లోగా నోటీసులో తెలిపిన మొత్తం బ్యాంకు రుణ బకాయి **30-12-2017 నాటికి రూ. 32,39,032/- (ముప్పై రెండు లక్షల ముప్పై తొమ్మిది వేల ముప్పై రెండు రూపాయలు మాత్రమే)** {అయితే, గౌరవనీయ DRT, హైదరాబాద్ వారి డిక్రీ తేది: 18-11-2021 ప్రకారం, ప్రస్తుత బకాయి **రూ. 64,41,045/-(అరవై నాలుగు లక్షల నలభై ఒక్క వేల నలభై ఐదు రూపాయలు మాత్రమే)** ప్లస్ **03-02-2021** నుండి తదుపరి వడ్డీ మరియు ఇతర వర్తించు ఖర్చులు & చార్జీలు} ప్లస్ దానిపై తదుపరి వడ్డీ & ఇతర వర్తించు ఖర్చులు/చార్జీలను తిరిగి చెల్లించాల్సిందిగా వారిని కోరడం జరిగింది. రుణగ్రహీత/హామీదారులు సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8తో చదువబడే సదరు చట్టం యొక్క సెక్షన్ 13లో సబ్ సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించి దిగువ సంతకందారు దిగువ వివరించబడిన ఆస్తిని **05 జూన్ 2024న** స్వాధీనం చేసుకోవడం జరిగింది రుణగ్రహీత/హామీదారులకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది.
సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవీ నిర్వహించరాదని మరియు సదరు ఆస్తితో నిర్వహించు ఏదేని లావాదేవీలు మొత్తం **రూ. 64,41,045/- (అరవై నాలుగు లక్షల నలభై ఒక్క వేల నలభై ఐదు రూపాయలు మాత్రమే)** ప్లస్ **03-02-2021** నుండి తదుపరి వడ్డీ మరియు ఇతర వర్తించు ఖర్చులు & చార్జీలు కొరకు **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క చార్జ్‌కు లోబడి మాత్రమే జరుగవలెనని ప్రత్యేకించి రుణగ్రహీత/హామీదారులను మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలముగా హెచ్చరించడమైనది.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించే సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లో సబ్ సెక్షన్ (8)నిబంధనలను గమనించాలని రుణగ్రహీతలు/హామీదారులను కోరడమైనది.

స్థిరాస్తుల వివరణ

ఐటం సం.1: శ్రీమతి చావ శిరీష భర్త శ్రీ నరేంద్రబాబు పేరున ఉన్న, ఎస్ఆర్ఒ, ఖమ్మంతో నమోదైన సేల్ డీడ్ నం. 3539/2012, తేది: 16-03-2012 ప్రకారం, 240 చ.గజాలు లేదా 200.66 చ.మీటర్ల విస్తీర్ణం కలిగిన, ఖమ్మం అర్బన్ మండలం మరియు ఖమ్మం మున్సిపాలిటీ, పాకబండ గ్రామంలోని సర్వే నం. 43 & 44లో గల ప్లాట్ నం. 57 గల నివాసిత స్థలం యావత్తు మరియు సరిహద్దులు: **తూర్పు:** ప్లాట్ నం. 41, **దక్షిణం:** ప్లాట్ నం.56, **పశ్చిమం:** 30'' వెడల్పు రోడ్డు, **ఉత్తరం:** ప్లాట్ నం. 58.
ఐటం సం.2: శ్రీమతి చావ శిరీష భర్త శ్రీ నరేంద్రబాబు పేరున ఉన్న, ఎస్ఆర్ఒ, ఖమ్మంతో నమోదైన సేల్ డీడ్ నం. 4043/2012, తేది: 28-03-2012 ప్రకారం, 183.33 చ.గజాలు లేదా 153.28 చ.మీటర్ల విస్తీర్ణం కలిగిన, ఖమ్మం అర్బన్ మండలం మరియు ఖమ్మం మున్సిపాలిటీలోని సర్వే నం. 470/**లూ** లో గల ప్లాట్ నం. 8 భాగం గల నివాసిత స్థలం మరియు సరిహద్దులు: **తూర్పు:** మడూరి లక్ష్మీ నరసయ్య భూమి, **దక్షిణం:** ఇతరుల భూమి, **పశ్చిమం:** ప్లాట్ నం. 8 భాగం, **ఉత్తరం:** రోడ్డు.

తేది: 05-06-2024 అభీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
ప్రదేశం: హైదరాబాద్ SARB, హైదరాబాద్

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

సత్తుపల్లి: బడిబాట ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

ఎర్రుపాలెం : సమావేశంలో మాట్లాడుతున్న హెచ్ఎం రాజు

ఖమ్మం రూరల్ : బడిబాటలో పాల్గొన్న అధికారులు

రఘునాథపాలెం: ర్యాలీలో పాల్గొన్న ఎంఈవో శ్రీనివాస్

కొణిజర్ల: ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

చింతకాని : బస్వాపురంలో బడిబాట ప్రతిజ్ఞ

ముదిగొండ : మేడేపల్లిలో..

బోనకల్లు : ఆళ్లపాడులో బడిబాట

వేంసూరు: ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

ఖమ్మం ఎడ్యుకేషన్, జూన్ 6: ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని, తగిన వనరులు, మౌలిక సదుపాయాలు సమకూరుతాయని డీఈవో సోమశేఖరశర్మ పేర్కొన్నారు. పాఠశాలలను తీర్చిదిద్దడం, ప్రవేశాల పెంచడం కోసమే ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తుందని తెలిపారు. ఖమ్మం బాలాజీనగర్‌లో గురువారం చేపట్టిన బడిబాట కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పలు శాఖల అధికారులతో సమావేశమయ్యారు. బడిబాట కార్యక్రమ ఆవశ్యకత గురించి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బడిబయట పిల్లలను గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడమే బడిబాట కార్యక్రమ ప్రధాన ఉద్దేశమని అన్నారు. ఈ నెల 6 నుంచి 19 వరకు బడిబాట నిర్వహించాలని సూచించారు.

రఘునాథపాలెం, జూన్ 6: బడి ఈడు పిల్లలందరినీ బడిలో చేర్పించాలని ఖమ్మం అర్బన్ ఎంఈవో ఎం.శ్రీనివాస్ తల్లిదండ్రులకు సూచించారు. మండల కేంద్రమైన రఘునాథపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ప్రొఫెసర్ జయశంర్ బడిబాట కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.

మధిర, జూన్ 6: ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను చేర్పించాలని మండల విద్యాశాఖ అధికారి వై.ప్రభాకర్‌రావు అన్నారు. గురువారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని మండలంలో, పట్టణంలో ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలను, బోధిస్తున్న విద్యపై అవగాహన కల్పించారు.

తిరుమలాయపాలెం, జూన్ 6: తిరుమలాయపాలెం మండలంలో బడిబాట మొక్కుబడిగా సాగింది. ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమానికి తక్కువ సంఖ్యలో హాజరై మొక్కుబడిగా బడిబాట నిర్వహించి వెళ్లిపోయారు. ఉన్నదాధికారుల పర్యవేక్షణ లేకపోతే మండలంలోని గ్రామాల్లో బడిబాట సక్రమంగా జరిగే అవకాశం లేదని పలువురు అభిప్రాయపడుతున్నారు.

ముదిగొండ, జూన్ 6: ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్ల పెరుగుదల కోసం మండల వ్యాప్తంగా బడిబాట నిర్వహించారు. ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి గ్రామాల్లో ర్యాలీ నిర్వహించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు.

బోనకల్లు, జూన్ 6: బడిబాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థుల ఇంటిబాట పట్టారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులతో కలిసి గ్రామాల్లో ప్రదర్శన నిర్వహించి పాఠశాలల్లో ప్రతిజ్ఞ చేయించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించి వారి విద్యాభివృద్ధికి బాటలు వేయాలని కోరారు.

సత్తుపల్లి, జూన్ 6: బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలని ఉపాధ్యాయులు తల్లిదండ్రులకు సూచించారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా గురువారం గాంధీనగర్ ప్రాథమిక పాఠశాలలో ప్రతిజ్ఞ, ర్యాలీ చేపట్టారు. ఉపాధ్యాయులు ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజనంతో పాటు, క్రమశిక్షణ గల చదువు ఉంటుందని, ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు.

వేంసూరు, జూన్ 6: మండలంలోని కందుకూరు గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ ఆధ్వర్యంలో గురువారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలేత గ్రామంలో ర్యాలీ నిర్వహించి తల్లిదండ్రులను కలిసి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు.

కొణిజర్ల, జూన్ 6: మండలంలోని సింగరాయపాలెం గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో గురువారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత గ్రామంలో ర్యాలీ నిర్వహించి విద్యార్థుల తల్లిదండ్రులను కలుసుకొని తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు.

ఖమ్మం రూరల్, జూన్ 6: బడిఈడు పిల్లలందరూ బడుల్లోనే ఉండాలని, పెద్దలు మాత్రమే పనుల్లో ఉండాలని తహసీల్దార్ పీ రాంప్రసాద్, ఎంఈవో ఎం శ్యాంసన్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో బడిబాట కార్యక్రమం ప్రారంభమైంది. తొలుత సంబంధిత మండలశాఖల అధికారులతో ఎంఈఓ సమన్వయ సమావేశం నిర్వహించి బడిబాట ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బడిబాట ర్యాలీని ప్రారంభించారు.

ముగిసిన క్రికెట్ శిక్షణ

క్రికెట్ కోచ్‌ను సన్మానిస్తున్న హెచ్‌సీఏ ప్రతినిధులు

ఖమ్మం సిటీ, జూన్ 6: నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన హెచ్‌సీఏ క్రికెట్ శిక్షణ శిబిరం గురువారంతో ముగిసింది. క్రీడాకారులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ఏఆర్ ఏసీపీ సుశీల్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. నేటి ఔత్సాహికులే రేపటి జాతీయ స్థాయిలో రాణించే క్రికెటర్లు అవుతారని అన్నారు. నిత్యం సాధన చేస్తే ఏ ఆటలోనైనా రాణించవచ్చునని అన్నారు. క్రికెట్‌లో మెళకువలు తెలుసుకుంటే ఉత్తమ క్రికెటర్‌గా ఎదుగుతారని గుర్తుచేశారు. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ శిక్షణ శిబిరానికి క్రీడాకారులు భారీగా తరలిరావడం అభినందనీయమని పేర్కొన్నారు. జిల్లా యువజన, క్రీడల అధికారి సునీల్‌రెడ్డి మాట్లాడుతూ.. క్రీడారంగంలో క్రికెట్ అంటేనే యువతీ యువకులు మక్కువ చూపిస్తున్నారని అన్నారు. మంచి శిక్షణ తీసుకుని జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు. వివిధ క్రీడల కోచ్‌లు ఎండీ గౌస్, ఎండీ అక్బర్ అలీ, జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి చేకూరి వెంకట్, జిల్లా కోఆర్డినేటర్ ఎండీ మసూద్ పాషా, ఎండీ ఫరూక్, శిక్షకులు తురాబ్ అలీ, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

చట్టాలపై సంపూర్ణ అవగాహన అవసరం
ఏసీపీ వెంకటేష్ సాంబరాజు

అవగాహన కల్పిస్తున్న ఏసీపీ వెంకటేష్ సాంబరాజు

ఖమ్మం రూరల్, జూన్ 6: నూతన చట్టాలపై సంపూర్ణ అవగాహన అవసరమని ఏసీపీ వెంకటేష్ సాంబరాజు అన్నారు. జూలై 1వ తేదీ నుంచి భాతర ప్రభుత్వం నూతన నేరచట్టాలు -2023 అమలులోకి తీసుకురానునన నేపథ్యంలో పలు కేసుల నమోదు, దర్యాప్తు విచారణలో పాటించాల్సిన నూతన విధానాలపై సిబ్బందికి పూర్తి పరిజ్ఞానం ఉండాలన్నారు. గురువారం మండలంలోని ప్రియదర్శిని ఇంజినీరింగ్ కళాశాలలో జరిగిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత న్యాయవ్యవస్థ ఎన్నో సవాళ్లు ఎదుర్కొన్నదని, అవసరాన్ని బట్టి ప్రజా భద్రత, సామాజిక న్యాయం కోసం ఎన్నో చట్టాల రూపకల్పన జరిగాయన్నారు. ప్రతి ఒక్కరూ నూతన అంశాలను నేర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీఐ శ్రీధర్, ఎస్సైలు శ్రీనివాస్, ప్రవీణ్‌కుమార్, గిరిధర్‌రెడ్డి, ఖుష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

10నుంచి రామాలయ ద్వితీయ వార్షికోత్సవాలు

కారేపల్లి, జూన్ 6: మండలలోని కొత్తూరుతండాలో గల సీతారామ ఆలయ ద్వితీయ వార్షికోత్సవాలను ఈనెల 10వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు దేవాదాయ శాఖ మండల ఇన్‌చార్జి వేణుగోపాలాచార్యులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రెండు రోజుల పాటు నిర్వహించనున్న ఈ పూజలను ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ప్రారంభిస్తారని పేర్కొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి పూజల్లో పాల్గొనాలని కోరారు.

ఆంజనేయస్వామి ఆలయంలో హుండీ చోరీ

కారేపల్లి, జూన్ 6: మండలంలోని భాగ్యనగర్‌తండాలో గల ఆంజనేయస్వామి ఆలయంలో గురువారం తెల్లవారుజాముల గుర్తుతెలియని వ్యక్తులు హూండీని ఎత్తుకెళ్లారు. స్థానికులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్సై రాజారాం సిబ్బందితో కలిసి ఆంజనేయస్వామి ఆలయానికి చేరుకొని ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఆలయ ప్రాంగణంలో గల సీసీ కెమెరాల్లో నమోదైన దృష్యాలను పరిశీలించేందుకు హార్డ్‌డిస్క్‌ను తీసుకెళ్లారు. సీసీ కెమెరాల పుటేజీల ఆధారంగా దొంగలను పట్టుకుంటామని ఎస్సై రాజారాం తెలిపారు.

రాజసాయి మందిరంలో అన్నదానం

పెనుబల్లి, జూన్ 6: మండలంలోని వీఎం బంజరలో ఉన్న శ్రీరాజ సాయి మందిరంలో దాతలు అందజేసిన విరాళాలతో గురువారం అన్నదానం నిర్వహించారు. ప్రతి గురువారం అన్నదానం చేయదల్చిన వారు తొలుత ఆలయ కమిటీకు తెలపాలని చైర్మన్ జన్నారెడ్డి విజయ తెలిపారు. కార్యక్రమంలో భీమిరెడ్డి శ్యామల, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

తిరుమలాయపాలెం, జూన్ 6: చికిత్స పొందుతూ వ్యక్తి మృతిచెందిన ఘటన గురువారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పిండిప్రోలు గ్రామానికి చెందిన కాంపాటి రమేశ్ (48) గత నెల 31వ తేదీ రాత్రి ఖమ్మం నుంచి బైక్‌పై ఇంటికి వస్తున్నాడు. ఈ క్రమంలో తిరుమలాయపాలెం పెట్రోల్ బంక్ సమీపంలోకి రాగానే గేదెలు పరుగెత్తుకుంటూ వెళ్లి బైక్‌కు తగిలాయి. బైక్‌పై నుంచి కింద పడడంతో రమేష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రున్ని మొదట ఖమ్మం అనంతరం మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలించారు. హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతిచెందాడు. రమేష్‌కు భార్య చుక్కమ్మ, ఇద్దరు కుమార్తెలు, ఓ కుమారుడు ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పేదరిక నిర్మూలనలో చైనా ఆదర్శం

మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాచర్ల భారతి

పెనుబల్లి, జూన్ 6: ప్రపంచంలోనే సోషలిజం సమానత్వం అమలుపరిచి పేదరిక నిర్మూలన చేపట్టిన దేశం చైనా తప్ప మరొకటి లేదని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు మాదినేని రమేష్ అన్నారు. మండలంలోని లంకపల్లి పీన్ఆర్ ఫంక్షన్‌హాల్‌లో మండల కార్యదర్శి గాయం తిరుమలరావు అధ్యక్షతన జరిగిన రెండు రోజులు జరుగనున్న సీపీఎం రాజకీయ శిక్షణ తరగతులను సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాచర్ల భారతి ప్రారంభించారు. చలమాల విఠల్‌రావు, గుడిమెట్ల బాబు, తడికమల్ల చిరంజీవి, మిట్టపల్లి నాగమణి, నాగబాలకృష్ణ, ప్రసాద్, రామకృష్ణ, సీతరాములు పాల్గొన్నారు.

10న హైదరాబాద్‌లో సదస్సు

కొణిజర్ల, జూన్ 6: ఈ నెల 10వ తేదీన హైదరాబాద్‌లో 'గ్రామీణ ఉపాధిహామీ చట్టం అమలు సవాళ్లు' అనే అంశంపై జరిగే సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం జిల్లా అధ్యక్షుడు మెరుగు సత్యనారాయణ, జిల్లా సహాయ కార్యదర్శి తాళ్లపల్లి కృష్ణ కోరారు. గురువారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కొణిజర్ల మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలోని పెద్దమునగాలలో ఉపాధి పని ప్రదేశాలను వారు సందర్శించారు. పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పాల్గొన్నారు.

నీట్ ర్యాంకర్‌కు సన్మానం

వైరాటౌన్, జూన్ 6: వైరా మున్సిపాలిటీ 7వ వార్డు బ్రాహ్మణపల్లికి చెందిన షేక్ మదార్ కుమారుడు షేక్ అన్వర్‌పాషా నీట్ ఫలితాల్లో 720 మార్కులకు 527 మార్కులు సాధించాడు. గురువారం వార్డు కౌన్సిలర్ ఫణితి ఉష, ఫణితి సైదులు అన్వర్‌పాషాను సన్మానించి రూ.10వేలు అందజేశారు. మధు, శ్రీను, జనార్ధన్, నర్సింహారావు, మల్లూరి వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, మస్తాన్, అక్బర్, అబ్బాస్, శ్రీను, అశోక్, నాగార్జున్, పుల్లయ్య, పాషా, రవి, సైదులు, ఫణితి వంశీ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

రఘునాథపాలెం, జూన్ 6: విద్యుత్ లైన్ల మరమ్మతు పనుల్లో భాగంగా మంచుకొండ సబ్‌స్టేషన్ బూడిదంపాడు ఫీడర్ పరిధిలో శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ సతీశ్ గురువారం ఒక ప్రకటనతో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు బూడిదంపాడు, సూర్యాతండా, వాంకుడోతు తండా, పుతానీతండా గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదని వివరించారు.

16న షటిల్ బ్యాడ్మింటన్ సెలక్షన్స్

ఖమ్మం సిటీ, జూన్ 6: ఖమ్మంలోని పటేల్ ఇండోర్ స్టేడియంలో ఈ నెల 16న జిల్లాస్థాయి షటిల్ బ్యాడ్మింటన్ సెలెక్షన్స్ పోటీలు నిర్వహించనున్నట్లు బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా కార్యదర్శి ఉప్పల్‌రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అండర్ - 11, 13, 15, 17, 19 విభాగాల్లో పోటీలు ఉంటాయని వివరించారు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు ఈ నెల 14లోపు ఎంట్రీలను పంపించాలని సూచించారు. ఇక్కడ ఎంపికైన క్రీడాకారులను రాష్ట్రస్థాయి పోటీలకు పంపిస్తామన్నారు. పూర్తి వివరాలకు 8179422953, 77320 61815 నెంబర్లలో సంప్రదించాలని సూచించారు.

పవర్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభిస్తున్న అధికారులు

రఘునాథపాలెం, జూన్ 6: నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించే ప్రక్రియలో భాగంగా ఖమ్మం టేకులపల్లి 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో రూ.కోటి విలువైన 8 ఎంవీఏ పవర్ ట్రాన్స్‌ఫార్